RNI No: 2011 / 39606

# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 177 శుక్రవారం 22 ఆగస్టు 2025

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## రైతులకు శిక్షణ

వీరపునాయునిపల్లె (పబ్లిక్ టుడే ): వీరపునాయునిపల్లె రైతు సేవా కేంద్రంలో గురువారం ఆత్మ వారి సహకారంతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానంగా భూసార యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్యం గురించి రైతులతో చర్చించడం జరిగింది.నేలలు వాటిలోని సహజంగా ఉన్న పోషక పదార్థాలతో పాటు, అదనంగా వేసిన సేంద్రీయ మరియు రసాయనిక ఎరువుల్లోని పోషకాలను మొక్కలకు అందజేసి పంట దిగుబడికి దోహదపడుతాయని, కాబట్టి నేలల్లో ఉన్న భూసారాన్ని తరచూ తెలుసుకోవటం ఎంతో అవసరమని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసరపు ఖర్చులు చేయకుండా, నేల సారవంతాన్ని కాపాడుకుంటూ, అధిక మరియు సుస్థిర దిగుబడులను పొందవచ్చని, దీనికి సంబంధించి రైతులు తమ పొలంలోని మట్టిని 2-3సం?లకు ఒకసారి పరీక్ష చేయించుకుంటే పోషక పదార్థాల గురించేకాక, భూమిలోని చౌడు గుణాలను, ఎక్కువ సున్నం కలిగిన గుణాన్ని, విషపదార్థాల కలయికను(నేలలు కాలుష్యమైనప్పుడు) గుర్తించేందుకు కూడ భూసార పరీక్ష చేయించుకోవాలని తెలిపారు.ఇటీవలికాలంలో పురుగులు రోగనిరోధకశక్తి పెంపొందించుకోవటం వలన వీటి వాడకం రైతు సోదరులకు సత్ఫలితాలు ఇవ్వటం లేదని, పైపెచ్చు విచ్చలవిడిగా పురుగు మందుల వాడకం వలన వ్యవసాయ ఉత్పత్తులలో పురుగు మందుల అవశేషాలు పెరిగి నాణ్యతా పరంగా లోపాలు తలెత్తటం పరిపాటి అయ్యిందని, రైతు సోదరులు రసాయన పురుగు మందుల మీద మాత్రమే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను పెంపొందించుకోవలసిన అవసరం(మిగతా 2వ పేజీలో)



## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

### అసోసియేట్ డీన్ నాగరాజు

పులివెందుల (పబ్లిక్ టుడే ) చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అని వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం కళాశాల అసోసియేట్ డీన్ నాగరాజు అన్నారు. రైతులకు ఉద్యాన తోటలలో చిరుధా న్యాల సాగుపై ఉద్యాన కళాశాల, పులివెందుల అసోసియేట్ డీన్ ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణ మరియు స్వయం ఉపాధి కల్పనపై అవగాహన శిక్షణా కార్యక్రమము జరేగింది.ఈ కార్యక్రమంలో పులివెందుల మండలంలోని 'యెద్దుల యేని గ్రామ ఎస్.సి. రైతులు మరియు ఇతర పల్లెల రైతులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా ఎస్.సి. రైతులకు ఉచితంగా . పికె ఎమ్ - 1 మునగ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మునగ విశిష్టతను తెలిపి సంపూర్ణ ఆరోగ్యం నకు మునగ ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాం.ఎం విజయ గోపాచ్, అసోసి యేట్ (మిగతా 2వ పేజీలో)

## మైదుకూరు సిండికేట్ రైతుసేవ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా పాశం మారుతి ప్రమాణస్వీకారం

మైదుకూరు పబ్లిక్ టుడే: మైదుకూరు సిండికేట్ రైతుసేవ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా "పాశం మారుతీ డైరెక్టర్‌లుగా కొండారెడ్డి నరసింహులుల ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను గజమాలతో శాలువాతో ఘనంగా సన్మానించిన పాశం మారుతి మైదుకూరు సిండికేట్ రైతుసేవ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా బాధ్యతలు అందించినందుకు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కడపజిల్లా లో అత్యున్నత సొసైటీ మైదుకూరు సొసైటీ కావడం గర్వకారణంమైదుకూరు సొసైటీ లో గ్రూప్ వన్ స్థాయి అధికారులు శిక్షణ పొందిన సొసైటీ ఎన్నో



సంవత్సరాలనుండి ఉన్న సొసైటీ లకంటే 1975 లో ఏర్పడ్డ సొసైటీ ఆదాయం లో ప్రతి నెల రెండు లక్షలు రూపాయలు ఉండటం సంతోషం మంచి సొసైటీ కాబట్టే అయిదు కోట్ల రూపాయలు పైన ఫిక్స్ డిపాజిట్ ఉంది.మైదుకూరు సొసైటీ తరపున 15 కోట్ల పైన రైతులకు రుణాలు అందించింది. రైతు ఋణం లో పది శాతం షేర్ కాపిటల్ ను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెల్లి తగ్గించేందుకు కృషి చేస్తా.గత వైసీపీ ప్రభుత్వం లో జరిగిన అవక తవక లకు ఆడిట్ లో తెలీతే డబ్బులు కుడా చెల్లించారు.చైర్మన్ మారుతి సొసైటీ లాభల్లోకి వచ్చేలా కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలి.అవినీతి లేకుండా రైతులకు సేవలు అందించాలి.ముప్పై నలభై లక్షల రూపాయలు ఆస్తి పెట్టుకొని మూడు లక్షల ఋణం ఇవ్వడం జరుగుతుంది.అప్పు కట్టకుంటే ఆస్థి ని స్వాధీనం చేయనుకునే చట్టం సొసైటీ లకు ఉన్న రైతు విషయంలో ఉదాసినంగా ఉంటారు.రుణ మాఫీ అవుతుంది అని కొందరు రైతులు కట్టకుండా (మిగతా 2వ పేజీలో)

# అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించడం దారుణం

## వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్



పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే) :దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని పులివెందుల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ తెలిపారు. 30 సంవత్సరాల నుంచి తీసుకున్న పింఛన్లు కూడా ఎందుకు రి వెరిఫికేషన్ చెయ్యవలసిన అవసరం ఏముంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు ఈ సంవత్సరం జనవరి నుండి రి వెరిఫికేషన్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే అయితే ఈనెల 10వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు అని ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 8000మంది పింఛన్లు తొలగించారని అన్నారు ఎంతోమంది అనర్హులు సైతం అర్హులుగా ధ్రువీకరించినట్లుగా నోటీసు అందజేశారు అన్నారు మరి కొంతమంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది ని. దీనివలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీరికి పెన్షన్ తొలగించడం జరుగుతుంది అని చాగలేటి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు అర్హులైన దివ్యాంగులు పింఛన్లు ఇస్తాము అని చెప్పిన కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా అర్హత కలిగిన ఎంతోమంది దివ్యాంగుల పింఛన్లు తొలగించడం తీవ్ర అన్యాయం అని అన్నారు రీ అసెస్మెంట్ ను నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులకు అందని పక్షంలో ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో. సునీల్,చాగలేటి రామసుబ్బయ్య కు ప్పాలపల్లి ఈశ్వర్.వీర పుల్లయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ సెలవుపై పంచాయతీ కార్యదర్శులు

రాయచోటి న్యూస్: తమ సహాయ దయోగులైన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ రాయచోటి రూరల్ మండలానికి చెందిన కార్యదర్శులు సామూహిక సెలవు పై వెళ్లారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ సక్రమంగా నిర్వహించిన ఏదన్నా కారణంగా రాయచోటి డివిజన్ పరిధిలోని నలుగురు పంచాయతీ కార్యదర్శులను రెండు రోజుల క్రితం కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఇందుకు ఎందుకు నిరసనగా రాయచోటి మండలంలోని చెన్నముక్కపల్లి, శ్రీ నివాసులు,గొర్ల ముదివేడు రమాదేవి, సిబ్యాల వెంకటరమణ, పే మ్మాడపల్లి సాజియా, దిగుఅంబవరం శివలక్ష్మి, కాటిమాయకుంట మల్లికార్జున తదితర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవు పై వెళ్లారు. ఈ మేరకు ఎంపీడీవో సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.



# ప్లస్ టూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

పబ్లిక్ టుడే రాయచోటి: ఆగస్టు 21: జిల్లా వ్యాప్తంగా ప్లస్ టు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతగా వుందని వెంటనే తగిన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించటకు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కె. సుబ్రమణ్యం ని కోరినట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, జాబీర్ తెలిపారు.జిల్లా డిఇఓ కార్యాలయంలో డిఇఓ ని కలిసి ఉపాధ్యాయ మరియు పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అనేక రకాల భోధనేతర పనులతో ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని కాబట్టి విద్యా శక్తి కార్యక్రమం ఐచ్ఛికంగానే అమలు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ విద్యా శక్తి కార్యక్రమం ఐచ్ఛికం మాత్రమేనని సదరు విషయం కమీషనర్ గతంలోనే స్పష్టం చేశారని తెలియజేసినట్లు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రిసోర్స్ పర్సన్స్ కు సంపాదిత సెలవు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు యూనిఫాం కొరత లేకుండా విద్యార్థులందరికీ అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2025 ఏప్రిల్ నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల నిర్వహణ మరియు పరీక్ష పేపర్లు దిద్ది మార్కులు వేసిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేయగా ఆయా బిల్లులను ట్రెజరీలో ఆమోదం పొందాయని త్వరలో ఉపాధ్యాయుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని హామి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దావూద్, రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి మరియు వరదా రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు శిక్షణ

**(1వ పేజీ తరువాయి)** ఎంతైనా వుంది. సస్యరక్షణలో పర్యావరణానికి హాని చేయకుండా, మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ, తమ కున్న ఆర్థిక వనరులతో చీడపీడలను నియంత్రించుకోవాలంటే జీవనియంత్రణ పద్ధతులు ఒక సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా రైతులకు అందుబాటులో ఉన్నాయి. పలు పంటలలో ఈ మధ్య ఎక్కువగా సిఫారసు చేస్తున్న సమగ్ర సస్యరక్షణలో జీవనియంత్రణ ఒక ప్రధానాంశంగా చేపట్టబడుతున్నదని తెలిపారు.రైతులు ప్రకృతి వ్యవసాయం అవలంబించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వలన నేల ఆరోగ్యంతో పాటు ఆరోగ్యకరమైన పంటను పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పాశం మారుతి ప్రమాణస్వీకారం

**(1వ పేజీ తరువాయి)**ఉంటారు వాటికీ అధిక వడ్డీ కట్టాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుత పరిస్థితి లో రుణమాఫీ ఉండదు కాబట్టి రైతులు రుణాలు సకాలంలో చెల్లించి అభివృద్ధి కి పాటుపడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏపీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**(1వ పేజీ తరువాయి)**డీన్ మరియు డా? శ్రీనివాసులు, అగ్రికల్చర్ అసోసియేట్ ప్రొఫెషర్ లు ఉద్యాన వనాల తోటలలో 'చిరుధాన్యాల' సాగు ఆవశ్యకతకు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం సంవత్సరం పొడవునా జరుగుతుందని మరియు ఎంపిక చేసిన రైతులకు జీవన ఎరువులు మరియు చిరుధాన్యాలు అందజేస్తామని తెలియ జేశారు. ఈ ఉద్యాన అధికారి రాఘవేంద్ర మాట్లాడుతూ ఇది రైతులకు అధిక ఆదాయాన్ని తక్కువ సమయంలో ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసికోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతు సోదరులకు ఎకరాకు సరిపడా మునగ మొక్కలు మరియు విత్తనాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల ఆధ్యా అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డి "వెంకట సుబ్బయను, రామాంజునేయ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, వినయకు మారరెడ్డి, నాసలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సర్టిఫికెట్‌లో శాతం తగ్గించి పెన్షన్ నిలిపివేయడం నేరం

పబ్లిక్ టుడే సుండుపల్లి ఆగస్టు 21: రాయచోటి న్యూస్: కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నది ఈ 15 నెలల్లో ఆరు లక్షలకు పైచిలుకు వృద్ధులు వితంతువుల పింఛన్లు తొలగించారు బాబు గారు పింఛను తొలగించడం చట్ట విరుద్ధం నేరం వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. చట్టపరంగా పోయిన వికలాంగుల వారి శాతం తగ్గించి పింఛన్లు తొలగించడం చట్టపరంగా నేరమని ఎన్నో కోర్టులు రుజువు చేశాయి కానీ చంద్రబాబు నాయుడు గారు అవన్నీ పక్కనపెట్టి ఈరోజు వికలాంగుల కడుపు కొడుతున్నారు ఇది చట్ట విరుద్ధం నేరమని చంద్రబాబునాయుడు గ్రహించాలి ఉదాహరణకి కోర్టు ఏం చెబుతున్నాయో చూడండి. హై కోర్ట్: ఇటీవల పలు ప్రాంతాల్లో వికలాంగుల పెన్షన్‌లు, డిసబిలిటీ సర్టిఫికెట్‌లో శాతం తగ్గించడం ఆధారంగా నిలిపివేయడం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య చట్టపరంగా సరైనది కాదని, ఇది హక్కుల ఉల్లంఘన మాత్రమే కాకుండా నేరం అని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. చట్టపరమైన హక్కులు %=అస్త్రస్త్రం శీట ్రావతీంశీఅం ఎఱ్త్ర ఙఱఎఱఎఅశ్రీఱఅవం ాఙ్, 2016 (్రాఔణ ాఙ్%, 2016) లోని సెక్షన్ 7 ప్రకారం వికలాంగులపై వివక్ష చూపరాదు.. సెక్షన్ 24 ప్రకారం వికలాంగులకు పెన్షన్, సోషల్ సెక్యూరిటీ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత.. సెక్షన్ 89 ప్రకారం ఈ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై శిక్షలు



విధించవచ్చు.. అలాగే, భారత రాజ్యాంగంలోని %ూతీఱఎశ్రీవ% 14 (సమానత్వ హక్కు), %ూతీఱఎశ్రీవ% 21(జీవన హక్కు), %ూతీఱఎశ్రీవ% 41(సోషల్ సెక్యూరిటీ హక్కు) ఉల్లంఘన అవుతుంది. కోర్టు తీర్పులు (%ఋుంవ ాఖుఎం)1. ఔ.ా%. నకర %ఎ. ఖఱఅశీఅ శీట ×అఎఱు, (1983) 1 ాజజ 305

%పెన్షన్ అనేది కరుణాపూర్వక అనుగ్రహం కాదు, ప్రతి పౌరుని హక్కు అని సుప్రీంకోర్టు తెలిపింది.. 2. కూనల్ సింగ్. %ఎ ఖఱఅశీఅ శీట ×అఎఱు, (2003) 4 ాజజ 524

%వికలాంగుల హక్కులను తగ్గించడం, బెనిఫిట్స్ ఆపడం చట్ట విరుద్ధం అని తీర్పు ఇచ్చింది. 3. స్టేట్ ఆఫ్ కేరళ జడ్జ్ %ఎ. ఖ%. లక్ష్మీ కుట్టి. (2001) 3 %ాజజ% 326. పెన్షన్ అనేది సోషల్ సెక్యూరిటీ హక్కు అని కోర్టు స్పష్టం చేసింది. క్రిమినల్ నేరం కూడా అవుతుంది. సెక్షన్166 %ఖ్రాజ -% ప్రభుత్వ అధికారి చట్టవిరుద్ధంగా వ్యవహరించినప్పుడు శిక్ష.

సెక్షన్ 420 %ఖ్రాజ -% మోసం చేసినట్లుగా పరిగణించబడుతుంది.

సెక్షన్ 468 %ఉ 471 ఖ్రాజ -%తప్పుడు డాక్యుమెంట్లు తయారు చేయడం ఉపయోగించడం.

అందువల్ల, డిసబిలిటీ శాతం తారుమారు చేసి పెన్షన్ నిలిపివేయడం ఒక సివిల్ ఉల్లంఘన ం క్రిమినల్ నేరం.

న్యాయ నిపుణుల హెచ్చరిక "వికలాంగుల శాతం తగ్గించి పెన్షన్ నిలిపివేయడం చట్టపరంగా తప్పు. బాధితులు హైకోర్టులో %ఔతీఱ్ ్రావ్ఱశీఅ (ూతీఱఎశ్రీవ% 226) వేసి, పెన్షన్ పునరుద్ధరణతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు కూడా పెట్టవచ్చు" అని. వికలాంగుల పెన్షన్ పునరుద్ధరణ కోసం కావాల్సినవి. పెన్షన్ రద్దు అయిన లేదా నిలిపివేయబడిన వికలాంగులు, పెన్షన్ పునరుద్ధరణ కోసం కింది పత్రాలను తప్పనిసరిగా. తీసుకురావాలి:

కావాల్సిన పత్రాలు

1. పాత పెన్షన్ కార్డు %శవతీశీఞ

2. ఙఱఎఱఎఅశ్రీఱ్‌అ% సర్టిఫికెట్ %శవతీశీఞ% (డిసబిలిటీ శాతం స్పష్టంగా కనిపించే విధంగా)3. ఆధార్ కార్డు %శవతీశీఞ% 4. రేషన్ కార్డు %శవతీశీఞ%. దయవుంచి చంద్రబాబు నాయుడు గారు మరొకసారి ఆలోచించి ఈ వికలాంగుల వృద్ధుల పింఛలను కొనసాగించాలని వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్ర నాయక్. సర్పంచ్ నాగయ్య. పలువురు పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్య బాధాకరం:టిఎన్ఎస్ఎఫ్

చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే,ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి నరసింహ నాయుడు ఆత్మహత్య చేసుకుని మరణించడం మనసుని కలచివేసిందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో తరచూ ఇలాంటి ఘటనలు జరగడం చాలా దురదృష్టకరమన్నారు.. విద్యార్థులు ఎవరైనా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే వెంటనే అధ్యాపకులకు,కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసి సహాయం తీసుకోవాలన్నారు. విద్యార్థి ఆత్మకు శాంతి కలగాలని మరియు అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్ సింహా,సిద్దార్థ్ రాయల్, మహేష్,అబ్దుల్,మధు మరియు సిపిఐ,పి ఆర్ వై ఎస్ ఎఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

బి కోడూరు (పబ్లిక్ టుడే): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అనునిత్యం ప్రజల అభివృద్ధి కోసం ప్రజల హక్కుల కోసం అన్నగారిన వర్గాలు భవితవ్యం కోసం అనునిత్యం పాటుపడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సమితి సభ్యుడు పడిగె వెంకటరమణ పేర్కొన్నాడు. గురువారం నాడు వీకోడూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కు అండ దండ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ బలోపేతం అయితే ప్రజా సమస్యలు కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల కోసం పోరాడే దానికి బలంగా ఉంటుందని, ప్రజల కొరకు వారి అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడుతున్న సిపిఐ పార్టీ అని ఉద్యమాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న సిపిఐని ప్రజలు ఆదరించాలని ఆయన అన్నాడు. మతోన్మాదానికి వ్యతిరేకంగా కులంవాదానికి వ్యతిరేకంగా పాటుపడుతున్న సిపిఐ మహాసభలు ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో జరుగుతున్నాయని ఇంటికో మనిషి ఊరికి ఒక బండి కదలి రావాలని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో బి కోడూరు మండల కార్యదర్శి ఎర్రపల్లె ప్రసాద్ రావు, ఏరియా కార్మిక సభ్యుడు ససమాల చెన్నయ్య పాల్గొన్నారు.



# ఉన్నత విద్యను అందించడమే అన్నమాచార్య లక్ష్యం

## విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్ప గంగిరెడ్డి

చింతకొమ్మాదిన్నె : పబ్లిక్ టుడే,విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకున్నప్పుడే జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడుచున్నని పేర్కొన్నారు అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్ప గంగిరెడ్డి. గురువారం నాడు కడప అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని,దానిని చేరేందుకు కృషి,పట్టుదలతో చదువుతే ఉన్నత స్థానాలు చేరుకోవచ్చునన్నారు.తమ విద్యాసంస్థలు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని, ఇంజనీరింగ్ విద్యకు ఉన్న పుష్కలమైన అవకాశాలు, మరే విద్యకు లేవన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి



తల్లిదండ్రులు, కళాశాల అధ్యయపకులు, కళాశాల యాజమాన్యం పాత్ర ముఖ్యమైనదని, విద్యార్థులు కూడా జీవితంలో ఉన్నతమైన స్థితిలో ఉండాలా అనే ఆలోచన రావాలన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ చొప్ప ఎల్లారెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధి లో యువ ఇంజనీర్ల పాత్ర కీలకమని, ఎంత ఇష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందన్నారు, అంతేకాకుండా నాలుగు సంవత్సరాలు ఇష్టంతో చదివితే 40 సంవత్సరాలు సుఖంగా ఉండొచ్చున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ,కళాశాల నియమ నిబంధనలను వివరిస్తూ,తమ కళాశాలలో ర్యాగింగ్ ఉండదని,క్రమశిక్షణ విలువలతో కూడిన నాణ్యమైన ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని, అందువల్లే తమ కళాశాలలో అధిక సంఖ్యలో చేరుతున్నారని,వారికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు హితేంద్ర మరియు రంజిత్ కుమార్లు విద్యార్థులకు విద్యా రుణాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు అధ్యాపక అధ్యాపకత సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు మరియూ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి



అట్లూరు( పబ్లిక్ టుడే)ఆగస్టు 21: గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి అని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అన్ని నిబంధనలను పాటించడంతో పాటు, ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకో వాలని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలంటూ కోరారు. ఇందుకోసం పోలీస్ వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులపై పోలీసులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అనుమతులు మంజూరు చేస్తామ న్నారు. ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా పూర్తి అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతి పొందిన ప్రదేశాలలో మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6. గంటల వరకు లౌడ్ స్పీకర్ల వాడకంపై నిషేధం ఉంటుంది. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఏర్పా టు చేయకూడదన్నారు. శాంతి, సామరస్యంతో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాలు రోడ్డుపై పెట్టొద్దన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి వినాయకుని మండపాల సమీప ప్రాంతంలో ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.




# జగన్మోహన్‌రాజుకి ఇన్చార్జి పదవి

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు

పబ్లిక్ టుడే సుందుపల్లి: ఆగస్టు 21: రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చమర్తి జగన్మోహన్ రాజు కు అప్ప చెప్పడంతో ఆయన అభిమానులు తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి తెలుగుదేశం కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఇటీవల ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో జగన్మోహన్ రాజు కీలకపాత్ర పోషించి గెలిపించేందుకు కృషిచేసి నియోజకవర్గంగా తెలుగుదేశం పార్టీని ప్రతిష్ట చేసినందుకు ఆయనకు ఇన్చార్జి పదవిని కట్టబెట్టారు దీంతో మండల కేంద్రంలోని తెలుగుదేశం కార్యాలయంలో మండల అధ్యక్షుడు కల్లే రెడ్డప్ప ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు భారీ కేక్ కట్ చేశారు అలాగే బుధవారం రాత్రి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శివరాం నాయుడు మోహన్ బాబు రుద్రరాజు ప్రసాదరాజు మాలేపాటి సురేష్ నాయుడు ఎల్వి రమణ మహమ్మద్ గౌస్ మోహన్ నాయుడు బెల్లాల రమణ రామరాజు దిలీప్ రాజు వెంకటయ్య పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోసువారిపల్లిలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

తంబళ్లపల్లె ఆగస్టు 21పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె మండలం కోసువారి పల్లి పంచాయతీలో పారిశు ద్ధ్యానికి పెద్దపీట వేసినట్లు కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. కోసువారిపల్లి లోని వీధులలో సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేయించి డంపింగ్ యార్డ్ కు తరలించి ఎరువు తయారీకి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా మురికినీటి కాలువలు శుభ్రం చేయించి దోమల నివారణకు బ్లీచింగ్ పిచికారి చేయించారు. తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయించి ప్రజలకు ఆరోగ్య సూత్రాలతో పాటు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. ప్రతినిత్యం గ్రీన్ అంబాసిడర్లు పారిశుద్ధంపై దృష్టి సారించి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు.



# విద్యార్థులకు మానసిక దృఢత్వం ఎంతో అవసరం

చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే,స్థానిక కె ఎస్ ఆర్ ఎమ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెష్మన్ ఇండక్షన్ కార్యక్రమం లో భాగంగా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మానసిక దృఢత్వంను విద్యార్థులు ఎలా అలవరచుకోవాలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజీవ్ గాంధీ మెడికల్ సైన్సెస్ (రిమ్స్), కడపలోని ప్రఖ్యాత మానసిక వైద్య నిపుణులు డా. ఆర్. వెంకట రాముడు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. రాముడు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి విద్యార్థులు ఇచ్చే ప్రాధాన్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. కళాశాల దశలోకి అడుగుపెట్టే విద్యార్థులు ఎదుర్కొనే మానసిక సవాళ్లను వివరించి,ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ స్థిరత్వం,ధైర్యాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు.



### యువతలో డ్రగ్స్ వాడకంపై హెచ్చరిక

ఈ సందర్భంగా ఆయన 15-25 సంవత్సరాల వయస్సు గల యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని గురించి హెచ్చరించారు. ఆసక్తి తోటి పిల్లల ఒత్తిడి మరియు ఒత్తిడి కారణంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనవుతారని, అది త్వరగా అలవాటుగా మారి జీవితాన్ని దెబ్బతీయగలదని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల మెదడు, గుండె, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలపై కలిగే దుష్ఫలితాలను వివరించడంతో పాటు విద్యాభ్యాసం మరియు వృత్తి జీవితం పై వాటి ప్రభావాన్ని వివరించారు. 'నశా ముక్త్ భారత్ అభియాన్' వంటి జాతీయ స్థాయి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ విద్యార్థులు అవగాహన కార్యక్రమాలు,డీ-అడిక్షన్ కేంద్రాల సహాయం తీసుకోవాలని ప్రోత్సహించారు. డ్రగ్స్‌కు నో చెప్పండి జీవితానికి అవును చెప్పండి అనే నినాదంతో ఆయన విద్యార్థులను చైతన్యపరచారు.

### వ్యక్తిత్వ వికాసానికి ఇది గొప్ప దశ

కళాశాల విద్య కేవలం పాఠశాల స్థాయి విద్యను మించినది మాత్రమే కాకుండా, ఇది వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమైన దశ," అని డా. రాముడు పేర్కొన్నారు, "విద్యార్థులు మేధస్సు అభివృద్ధితో పాటు మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిగణించాలి,"అని సూచించారు.

### ఇంటరాక్టివ్ సెషన్ తో ముగింపు

కార్యక్రమం చివరిలో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు డాక్టర్ రాముడు తో తమ సందేహాలను నేరుగా చర్చించుకునే అవకాశం పొందారు. పరీక్షల ఒత్తిడి, అధ్యయన సమయ నిర్వహణ,ఆరోగ్యకర జీవనశైలి వంటి అంశాలపై చర్చించి చక్కటి సలహాలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం విద్యార్థుల మనోబలాన్ని పెంచే విధంగా, విజ్ఞానంతో పాటు మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని కలిగించేలా వుందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రొఫెసర్ మరియు హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతి వి. రామచంద్రారెడ్డి. ఇండక్షన్ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ టి.రమేష్ బాబు, శ్రీమతి మేరీ జాస్మిన్ అధ్యాపకులు మరియూ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకుందాం

రామసముద్రం.ఆగస్టు 21పబ్లిక్ టుడే మండలంలో ప్రశాంతత వాతావరణం లో వినాయక చవితి పండగ జరుపుకుందాం అని సిఐ సత్యనారాయణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయనతోపాటు స్థానిక ఎస్సై రమేష్ బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మరో ఐదు రోజుల్లో వినాయక చవితి పండగ రాబోతుందని ప్రజా ప్రతినిధులు ప్రజలు ప్రశాంతత వాతావరణంలో రాజకీయాలకు కులాలకు మతాలకు అతీతంగా ఈ పండగ జరుపుకోవాలని తెలిపారు. మండపాలు ఏర్పాటు చేసే వినాయక చవితి కమిటీలు ప్రజలు నిర్వహకులు కచ్చితంగా పోలీస్ శాఖ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. పండగ సమయంలో విగ్రహాలు ఏర్పాటు చేసిన తర్వాత సాయంత్రం ఆనంద సమయంలో పిల్లలు మహిళలకు అలాగే భక్తులు గాని ప్రజలు కానీ విద్యుత్ దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో గొడవలకు ఎలాంటి తావు లేకుండా పండగ నిర్వహించుకోవాలన్నారు. ఏర్పాటు చేసే వినాయకుడి విగ్రహాన్ని ఇన్ని రోజులకి నిమజ్జనం చేస్తారో తెలపాలన్నారు. నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఐటిఐలో చేరి ఉద్యోగ అవకాశాలు పొందండి

తంబళ్లపల్లె ఆగస్టు 21 పబ్లిక్ టుడే బీతంబళ్లపల్లె లోని టి ఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐ లో టెన్త్ పాస్ అయిన విద్యార్థులు చదువుకుని భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందాలని ఐటిఐ ప్రిన్సిపల్ ఎం నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐలో మూడో దఫా అడ్మిషన్లు కోరుతున్నామని ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గవర్నమెంట్ ఐటిఐ నందు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోవాలని అనంతరం 29వ తేదీన ఐటిఐ లో జరిగే కౌన్సిలింగ్లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో అడ్మిషన్లు పొందాలని సూచించారు. తంబళ్లపల్లె ఐటిఐ లో గతంలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నతస్థాయి చేరి ఉద్యోగ అవకాశాలు పొందారని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.



# తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మద్దతు అవసరం

ప్రొద్దుటూరు, ఆగస్టు 21, పబ్లిక్ టుడే: దేశ ఉప రాష్ట్రపతి రాజీనామా నేపథ్యంలో జరగనున్న ఎన్నికలపై ఇర్ఫాన్ భాష స్పందించారు. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి సుప్రీం కోర్టు న్యాయమూర్తి వరకు ఎదిగిన రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి తరపున రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించబడ్డారని గుర్తు చేశారు. సుదర్శన్ రెడ్డి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక, ప్రగతిశీల న్యాయవాదుల్లో ఒకరని చెప్పారు. ఆయన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా, గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. ఆయన ఎల్లప్పుడూ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిర్భయంగా పోరాడారన్నారు. ఆయన తీర్పులను చదివితే పేదల పక్షాన



ఎన్నో తీర్పులు ఇచ్చారు. అలాగే రాజ్యాంగాన్ని, మౌలిక హక్కులను కాపాడారన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి పిల్ మార్గదర్శకాలను బలోపేతం చేసినందుకు కూడా ప్రసిద్ధి చెందారన్నారు. అలాంటి నాయకత్వం ఉన్న అభ్యర్థిని ఎంపీలు గెలిపించడం దేశానికీ, రాష్ట్రానికీ అవసరమని పార్టీలకు, వర్గాలకు అతీతంగా అందరు ఎంపీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పార్టీలు తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డిని ప్రోత్సహించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు, మతాలకు అవకాశాలు, మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి సానుకూలంగా ఆలోచించాలని పిలుపునిచ్చారు.



## సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల ధర్నా

తంబళ్లపల్లె ఆగస్టు 21 పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యాలయం ముందు మండలంలోని అంగన్వాడీలు తమ సమస్యల సాధనకు ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం సిఐటియు పిలుపుమేరకు అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షురాలు గౌరీ, కార్యదర్శి కరుణశ్రీ, మండల అధ్యక్షురాలు సులోచన లు మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచి ఆర్ఆర్ఎస్ రద్దు చేసి మినీ సెంటర్ల జీవో ఇచ్చి మార్పులు చేర్పులు చేసి సంక్షేమ పథకాల అమలు తోబాటు గ్రాటివిటీ జి.వో లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం 2014, రాష్ట్రం 2019 నుండి వేతనాలు పెంచకపోగా పని భారం మోపారన్నారు. పోషణ ట్రాకర్, బాల సంజీవని ఫోన్లు పనిచేయకపోగా ఇచ్చిన ఫోన్లు నెట్వర్క్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఇంకా పలు సమస్యలు వినతిపత్రాన్ని సిడిపిఓ సుజాత కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ ముండ్ల శ్రీనివాసులురెడ్డికి పాత్రికేయుల సన్మానం

చెన్నూరు (పబ్లిక్ టుడే): చెన్నూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ముండ్ల శ్రీనివాసరెడ్డిని మండల పాత్రికేయుల సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజు పాత్రికేయులు శాలువా కప్పి పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు లగిడి శివప్రసాద్ ,లేవాకు సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ముండ్ల శ్రీనివాస్ రెడ్డి చిన్న వయసులో సింగిల్ విండో చైర్మన్ బాధ్యతలు చేపట్టడంపై మండల విలేకరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలకు ప్రతిఫలంగా ఈ పదవికి ఎంపికైనందువులకు హర్షం వ్యక్తం చేశారు .శ్రీనివాస రెడ్డి నిత్యం ప్రజాసేవలో ఉంటూ పేద ప్రజల, రైతుల సమస్యలపై స్పందించి వారి సమస్యలను తీర్చడంలో ముందు ఉంటారని కొనియాడారు. వార్తాపత్రికలపై ఉన్న నమ్మకం, పాత్రికేయులపై ఉన్న గౌరవంతోనే విలేకరులు సన్మానంచేయడం జరిగిందన్నారు. ఇన్ని రోజులు కేవలం ఓ పార్టీ



నాయకుడుగా ఉండి ప్రజాసేవలో నిమగ్నం అయ్యాడని దీనికి తోడు సింగిల్విండో చైర్మన్ పదవి ద్వారా ఆయన మరిన్ని సేవలు చేసేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలతో సన్నితంగా మెలిగే స్వభావంతో పాటు, అతని మంచితనమే ఈ పదవికి ఎంపిక అయ్యేటట్లు చేసిందన్నారు. రాబోవు కాలంలో ఆయన మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలనివిలేకరులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఇసుక ఊబిలో చిక్కుకొని ముగ్గురు విద్యార్థుల మృతి

అన్నమయ్య జిల్లాలో విషాదం నెలకొంది. ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటన రాజంపేట మండలం రాయచోటి రోడ్డు నందు గల బాలరాజుపల్లిలో ఇసుక డంపు దగ్గర చోటు చేసుకుంది. ఇసుక ఊబిలో చిక్కుకుని మృతి చెందారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు ఘన స్వాగతం

మైదుకూరు పబ్లిక్ టుడే : మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి కుమారుడు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ గారికి కడప విమానాశ్రయం నందు శాలువా , బొకే ఇచ్చి స్వాగతం పలికిన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ యాపరాల చిన్న, మైదుకూరు నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు బురుగోళ్ల చిన్న ఘన స్వాగతం పలకడం జరిగింది.



# హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడనాడాలి

పులివెందుల (పబ్లిక్ టుడే ): హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడాలని సీడీయస్ ప్రాజెక్టు మేనేజర్ వలి అన్నారు.గురువారం స్థానిక రవణప్ప సత్రం హై స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఐఈసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన రాష్ట్రస్థాయి క్యాంపెయిన్ ను కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడీయస్ ప్రాజెక్టు మేనేజర్ వలి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలని ,హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడాలని ముఖ్యంగా యువతకు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం హెడ్ మాస్టర్ చెంద్రశేఖర్ రావుమాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదనీ అంటించుకునే వ్యాధి అని కొనియాడారు హెచ్ఐవి ని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, నాగిన్ బాషా, వల్లి, పుష్ప రాజు, శాంత కుమారి, మేరీ అలాగే సీడీయస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లే అవుట్‌లకు రుసుము చెల్లించి క్రమబద్ధీకరిస్తే మౌలిక వసతుల ఏర్పాటు



చెన్నూరు (పబ్లిక్ టుడే): మండలంలోని పలు గ్రామాల్లో కోట్లాది రూపాయలతో లేఅవుట్ వేసి ప్లాట్ల రూపంలో విక్రయించుకునే వారు గ్రామ పంచాయితీల పర్మిషన్ కోసం తగువిధంగా ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించుకుంటే వాటికి కావాల్సిన మౌలిక వస్తువులు గ్రామపంచాయతీలు ఏర్పాటు చేస్తాయని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫీసర్ కృష్ణ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం రోజు ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చెన్నూరు ,రామనపల్లె ,ఉప్పరపల్లె, దుగ్గనపల్లె ,తదితర గ్రామాలలో స్థలాలు విక్రయించుకునేందుకు లేఅవుట్లు తయారు చేశారన్నారు. అయితే వీటిని ఆయా గ్రామపంచాయతీ అనుమతి కోసం తగు రుసుము చెల్లించాలనిక్రమబద్ధీకరించుకోవాలని తెలియజేశారు. దీనికిగాను ఈ ఏడాది నవంబర్ 23వ తేదీ లోపు లేవుట్ల అనుమతి పొందేందుకుచెల్లించే ఫీజులలో 10% రాయితీ కూడా ఉంటుందని వివరించారు. ఆయా గ్రామపంచాయతీల ద్వారా తగు రుసుం చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారు స్థలాలను విక్రయించుకునేందుకు చట్టరీత్యా అర్హులవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చెన్నూరు గ్రామపంచాయతీ సెక్రటరీ రామసుబ్బారెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబకపల్లె గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలు రేపే

పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే) కడప జిల్లా లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలకు గ్రామ పెద్దలు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించన్నారు. అంబకపల్లె గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గడచిన రెండేళ్లుగా ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మూడవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి గంగమ్మకు ప్రత్యేక పూజాలు కుంకుమార్చన, అభిషేకంతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించనున్నారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించనున్నారు. అనంతరం భక్తుల కు భోజనాలు భారీగా ఏర్పాటు చేశారు, ప్రత్యేకంగా భజనలు ఆకట్టుకోనన్నాయి,, ఇప్పటికే అంబకపల్లె ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకలను పురస్కరించుకుని బంధువులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన కుటుంబీకుల రాకతో గ్రామం సందడిగా మారింది.






# ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠ

పులివెందుల (పబ్లిక్ టుడే ) పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే వెలం వారి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామాలయంలో గురువారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని నిర్వహించారు. అంతకుమునుపు ఆలయంలో యజ్ఞాలు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల గోపీనాథ్ శర్మ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్త్రీశక్తి ఉచిత బస్సు పథకంతో ఆర్థికంగా మహిళలకు ఎంతో మేలు

## మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి

అట్లూరు( పబ్లిక్ టుడే)ఆగస్టు 21: మహిళ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం పై మహిళల నుంచి మంచి స్పందన వస్తుంది. ఉచిత బస్సు పథకాన్ని స్వాగతిస్తూ అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల నంద గోపాల్ రెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అన్నిటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రమంతా ఉచితంగ బస్సులో ప్రయాణించే అవకాశం మహిళలకు కల్పించడం శుభ పరిణామన్నారు. ఎంతోమంది మహిళల కు ఆర్థికంగా సామాజికంగా ఈ పథకం ద్వారా ఉపశమనంమని, విద్యార్థినిలు ఉద్యోగిన్లు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందిని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి ప్రజాసంక్షేమ పథకాలును మరింత విస్తృతంగా అమలు చేయటానికి కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు నందగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# ఏలూరు ఎంపీ పుట్టాకు వినూత్న స్వాగతం

మైదుకూరు పబ్లిక్ టుడే : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి తనయుడు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ గారికి వినూత్నంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఫేస్ మాస్కులతో స్వాగతం పలికిన మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ యాపరాల చిన్న, మైదుకూరు నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు బురుగోళ్ళ చిన్న, యూనిట్ ఇంచార్జ్ బండి అమర్నాథ్ తుపాకుల రమణ పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

బి. కొత్తకోట ఆగస్టు 21పబ్లిక్ టుడే : అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ ఆదేశాల మేరకు బి. కొత్తకోట మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పక తీసుకోవాలని బి. కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసే వారు పోలీస్ స్టేషన్లో వినాయక మండపాలకు ఆన్లైన్లో అనుమతి తోపాటు ఎన్వోసీ పొందాలన్నారు. విగ్రహాల ప్రతిష్ట కు 5 మంది కమిటీ సభ్యులు హామీ పత్రం ఇవ్వాలని అదేవిధంగా స్థలం అనుమతి తప్పనిసరి అన్నారు. అగ్ని ప్రమాదాల నిరోధం, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక, విద్యుత్ శాఖ అనుమతి తో పాటు సమీపంలో ఇసుక, నీళ్ల డ్రమ్ములు



ఏర్పాటు చేయాలన్నారు. వినాయక విగ్రహాల ఎత్తు, బరువు నిర్వహించే రోజులు, నిమజ్జనం తేదీ, మార్గం వాహన వివరాలు తెలిపి డీజే సౌండ్ సిస్టం పెట్టరాదని సూచించారు. నిమజ్జనం సమయంలో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా కులాలు, మతాలు, పార్టీలకతీతంగా నిర్వహించాలని తెలియని వ్యక్తులపై రంగులు చల్లడం, అసభ్యకర నృత్యాలు చేయరాదన్నారు. నిమజ్జనం సమయంలో మైనర్లు మద్యం సేవించరాదని, ట్రాఫిక్కు ఇబ్బంది కలవకుండా క్రమశిక్షణ పాటించాలని, రద్దీ నియంత్రణకు నిర్వాహక కమిటీ వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అలా జరిగితే నిర్వాహకులు బాధ్యులని శాంతియుత వాతావరణంలో వినాయక చవితి నిర్వహించు కోవాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక ప్రాంతాలతో పాటు ఆలయాలు, మండపాల వద్ద పోలీసు బలగాలు మోహరిస్తామని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే 112 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. వినాయక చవితి ప్రశాంత వాతావరణంలో కుల మతాలకతీతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఓ ప్రకటనలో కోరారు.

## నేడు మండలంలో నిస్సార్ అహ్మద్ పర్యటన

రామసముద్రం ఆగస్టు 21 పబ్లిక్ టుడే: మండలంలో వైసిపి మండల కన్వీనర్ కేశవరెడ్డి మాట్లాడుతూ శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గౌరవ నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి పర్యటిస్తున్నట్లు తెలిపారు.రామసముద్రం మండలం నందు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కింద తెలుపబడిన గ్రామాల్లో కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఉదయం 10.00 గంటలకు రామసముద్రం మండలం నర్సాపురం నందు నందు పాల్గొంటారు.11.00 గంటలకు రాగిమాకులపల్లి పంచాయతీ నందు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 11.30 గంటలకు కేసి పల్లి పంచాయతీ నందు గడపగడపకు తిరిగి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.కావున రామసముద్రం మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, సర్పంచులు,ఉప సర్పంచులు, జడ్పిటిసి, ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ ఎండి రియాజ్ అహ్మద్‌కు ప్రశంసలు

ప్రొద్దుటూరు, ఆగస్టు 20 పబ్లిక్ టుడే : కడప జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన డిఎస్పీలు , సిఐలకు , బుధవారం కడప లో జరిగిన నేర సమీక్ష సమావేశం అనంతరం జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించారు. అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు తో పాటు డి.ఎస్.పి లు, సి.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బందిని ప్రశంసా పత్రాలు అందచేసిన జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అత్యుత్తమ పనితీరు కనబరచిన జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందిని కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్ ప్రశంసించారు. డి.ఐ.జి ప్రశంసా పత్రాలను నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ అందచేశారు.ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ ఎం.డి రియాజ్ అహమద్ ఉన్నారు.



## వినాయకుని మంటపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

చెన్నూరు (పబ్లిక్ టుడే) మండలంలోని ఏ గ్రామ పంచాయతీలో నైనా, ఏ వీధిలోనైనా సరే వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసే వారికి స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ ఎం కృష్ణారెడ్డి సూచించారు. చెన్నూరు పోలీస్ స్టేషన్ లో బుధవారం రోజుసీఐ ఆధ్వర్యంలో ఇరువర్గాలకు శాంతి కమిటీసమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులు ఉద్దేశించి మాట్లాడుతూ వినాయకుల విగ్రహాలను నిలిపే సమయంలో అనుమతితో పాటు వీధుల్లో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేసి కోవాలని అన్నారు. అలాగే వీధుల్లో నివాసం ఉండే ప్రజలకు శబ్ద కాలుష్యంతో పాటు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఇరువర్గాలు పరస్పర సహకారంతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న కూడా కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇరువర్గాల శాంతి కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటర్‌నెట్, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

మైదుకూరు పబ్లిక్ టుడే : ఇంటర్ నెట్, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు గురువారం మైదుకూరు మండలం వనిపెంట గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇన్స్పెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ నెట్ ద్వారా ఎంత మంచి జరుగుతుందో అంతే స్థాయిలో చెడుకు కూడా అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువులు, నైపుణ్యాలు నేర్చుకునే దశలో, సామాజిక మాధ్యమాల వలలో చిక్కుకుంటే భవిష్యత్తు నష్టపోవాల్సి వస్తుందన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

